# వరంగల్ వాయిస్

Evening Daily

సంపుటి : 04 | సంచిక : 69
పేజీలు : 08 | వెల: రూ.5/-

శుక్రవారం
నవంబర్ 29, 2024

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net


## జర్నలిస్టులకు రూ.10 లక్షల బీమా కల్పించాలి

చిన్న పత్రికల బలోపేతానికి చర్యలు చేపట్టాలి | టీఎస్ జేయూ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని

2లో..




2లో..




## రేపు నిట్ స్నాతకోత్సవం

- ముఖ్య అతిథిగా హాజరుకానున్న డాక్టర్ సమీర్ వి కామత్
- విద్యార్థులకు పట్టాల ప్రదానం




## త్వరలోనే మారనున్న రూపు రేఖలు

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఘనపూర్ మండల కేంద్రంలో నిర్మించనున్న 100పడకల అస్పత్రి, ఇంటిగ్రేటెడ్ డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్, ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ స్థలాలతోపాటు జఫర్ గడ్ మండలం కొనాయిచలంలో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ స్థలాలను జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి శ్రీహరి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం ఎంపీడివో కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

– వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్

వివరాలు2లో..




# కమీషన్ ఇచ్చుకో.. క్వారీలు పుచ్చుకో

- ఇష్టారాజ్యంగా రిజిస్ట్రేషన్లు
- సొసైటీల ఏర్పాటులో నిబంధనలకు పాతర
- చక్రం తిప్పుతున్న ములుగు డీసీఓ
- అవినీతిలో ఆరితేరిన ఘనుడు
- నాలుగేళ్లుగా ఇక్కడే తిష్ఠ
- ఉన్నతాధికారుల అండతో ఇష్టారాజ్యం

రోజురోజుకూ ఇసుకకు డిమాండ్ పెరుగుతోంది. దీంతో ఇసుక క్వారీల రిజిస్ట్రేషన్లలో అవినీతి రాజ్యమేలుతోంది. అక్రమ క్వారీలను అరికట్టాల్సిన అధికారే సొసైటీల పేరుతో నిబంధనలకు పాతర పెడుతున్నారు. కంచే చేను మేసినట్లుగా ములుగు జిల్లా సహకార శాఖ అధికారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఒక్కో సొసైటీ రిజిస్ట్రేషన్ కు రూ.5లక్షల వరకు ముడుపులు తీసుకుంటూ కోట్లకు పడగెత్తినట్లు ప్రచారం సాగుతోంది. డబ్బులకు ఆశపడి ఒకే గ్రామంలో రెండు, మూడు సంఘాలు రిజిస్ట్రేషన్ చేసినట్లు ఆరోపణలున్నాయి. ఉన్నతాధికారుల అండదండలతో గత నాలుగు సంవత్సరాలుగా ఇక్కడే తిష్ఠ వేసిన డీసీఓ ఇసుక కాంట్రాక్టర్లతో కుమ్మకై అమాయక ఆదివాసీలను దోపిడీ చేస్తున్నారు. ములుగు జిల్లా సహకార శాఖ అధికారి సర్దార్ సింగ్ అవినీతి అక్రమాలు, చట్ట వ్యతిరేక చర్యలపై సమగ్ర విచారణ జరిపి ఆదివాసీలకు న్యాయం చేయాలంటూ పలువురు జిల్లా కలెక్టర్, సహకార శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీతోపాటు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు ఫిర్యాదు చేసినా పట్టించుకునే వారే కరువయ్యారు. ఇప్పటికైనా సదరు అధికారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

– వరంగల్ వాయిస్, ములుగు

8లో..



## ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజు

- తెలంగాణ వచ్చుడో –కేసీఆర్ సచ్చుడో నినాదంతో కదిలిన కేంద్రం
- ఆయన పట్టుదలతోనే తెలంగాణ సాకారం
- మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం, మాజీ ఎమ్మెల్యే చల్లా

8లో..



## ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ యాత్ర

జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఆధ్వర్యంలో వర్క్ షాప్